
# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 1 ఏప్రిల్ 2025 | పేజీలు 8


కబ్జాకు గురైన గాజులరామారం సర్వే నెం.19 ఫారెస్ట్ భూమి మ్యాప్.. ఎన్‌జిటికి సమర్పించినది..

- కబ్జాకి గురైన భూమిలో ఆక్రమణలు తొలగించారా లేదా అనేది చెప్పలేదు..
- కబ్జాకి గురైన భూమిని తక్షణమే తిరిగి స్వాధీన పరుచుకోవాలని ఆదేశాలు..
- మేడ్చల్ జిల్లా కలెక్టర్, అటవీశాఖ, జిహెచ్ఎంసికి "ఎన్‌జిటి" ఆదేశాలు..
- వచ్చే వాయిదాకు నివేదిక సమర్పించక పోతే, రుసుము చెల్లించాకే నివేదిక స్వీకరిస్తాం..
- 2022 లో సుమారు 22 నిర్మాణాలకు జీహెచ్ఎంసి నోటీసులు..
- నోటీసుల తర్వాత మున్సిపల్ ఏం చర్యలు చేపట్టారో కూడా స్పష్టతను పేర్కొనలేదు..
- ఎన్‌జిటి ఆదేశాలపై గాజులరామారం సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్ నిర్లక్ష్యం..

## ఆ 18 ఎకరాల 34 గుంటల భూమి..

# ఎలా మాయమైంది..?

- ఆక్రమణకి గురైన భూములను ఎందుకు స్వాధీనం చేసుకోలేదు..?
- సర్వే నిర్వహించారు సరే..! రిపోర్ట్‌లో చర్యలు, స్వాధీనం, ప్రస్తావనే లేదెందుకు..?
- కలెక్టర్,ఫారెస్ట్, జీహెచ్ఎంసి అధికారులను ప్రశ్నించిన "నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్"..

మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో,
పెన్ పవర్, మార్చి 31

"నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్" ఆదేశాలను గౌరవిస్తూనే..! జిల్లా కలెక్టర్, అటవీశాఖ, జీహెచ్ఎంసి మూడు శాఖల అధికారులు బేఖాతర్ చేస్తున్నారా..? మూడేళ్ళుగా ఫారెస్ట్ భూముల కబ్జాలపై సర్వేలు నిర్వహించిన మూడు శాఖలు (రెవెన్యూ, అటవీశాఖ, జీహెచ్ఎంసి) గాజులరామారం గ్రామ సర్వే నెంబర్ 19 ఫారెస్ట్ భూమి కబ్జాకు గురైనట్టు గుర్తించిన అధికారులు.. 2022 జూన్ 30న 22 అక్రమ కట్టడాలకు 7 రోజుల సమయంతో నోటీసులు జారీచేసిన జీహెచ్ఎంసి సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్..! మూడేళ్ళుగా చర్యలు తీసుకోక పోవడానికి కారణం..? ఎన్‌జిటి ఆదేశాలపై జీహెచ్ఎంసి నిర్లక్ష్యమా..? 8.11 హెక్టార్లు(20.02 ఎకరాలు) కబ్జాకు గురైనట్లు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కి సమర్పించిన జిల్లా కలెక్టర్ నివేదికలో పేర్కొన్నారు.. మరో 18-34 ఎకరాల ఫారెస్ట్ భూమి కనబడుట లేదని, పేర్కొన్న అధికారుల నివేదికలో..! చర్యల ప్రస్తావన, స్వాధీన పరచుకున్నట్టు వివరాలు రిపోర్ట్‌లో లేకపోవడంపై ఎన్‌జిటి కోర్టు సీరియస్ అయింది..

-2లో




చెన్నై ఎన్‌జిటి సౌత్ జోన్ కోర్టు..


## నిరుద్యోగ యువత ఆర్థికాభివృద్ధికి..
# రాజీవ్ యువవికాస పథకం..

### తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క..

- జిల్లా కలెక్టర్‌లతో సోమవారం వీడియో సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం..
- రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాల యువతకు ప్రభుత్వం చేయూత..
- సుమారు 5 లక్షల యువతకు రాజీవ్ వికాస పథకం అందజేయనున్నట్లు వెల్లడి..
- వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని ఆదేశాలు..
- వీడియో సమీక్షలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

-3లో





వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

## ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

- దేశ వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు
- వరంగల్ లో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న సురేఖ
- అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

హైదరాబాద్ పెన్ పవర్:దేశ వ్యాప్తంగా ముస్లింలు రంజాన్ ను ఘనం గా జరుపుకుంటున్నారు. ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలంగాణ మంత్రి కొండా సురేఖ కూడా వరంగల్ లోని ఈద్గాలో ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ రంజాన్ శుభాకాంక్షలు

-6లో





# ఆ 18 ఎకరాల 34 గుంటల భూమి.. ఎలా మాయమైంది..?

4. In this regard, it is submitted that as per the above DGPS survey done, the area in the custody of the Forest Department and under encroachments is as follows:

| Sl.No | Village | Sy.No. | Area included in the Forest Block | |
|---|---|---|---|---|
| | | | Hectares | Acres-Gts |
| 1 | Gajularamaram | 19 | 190.68 | 471-14 |
| 2 | Gajularamaram | 25 & 26 | 5.93 | 14-26 |
| | | | 196.61 | 486.00 |
| 3 | Area now in the custody ofF.D. including area in which disputes cases filed in High C | 19, 25 & 26 | 181.30 | 447-04 |
| | Land encroached by others as confirme S&LR officials to be retrieved | | 8.11 | 20.02 |
| | Total area | | 189.05 | 467.06 |

5. The balance area to an extent of Ac 18-34 Gts., (486.00-467.06)is shortfall.

This is for kind information.

Yours faithfully,
Gowthy
District Collector
Medchal-Malkajgiri District

ఎన్‌జీటికి మేడ్చల్ జిల్లా కలెక్టర్ సమర్పించిన ఫారెస్ట్ భూమి కబ్జా వివరాలు..

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

Office of the Deputy City Planner,
Circle No.26, Kukatpally Zone,
Gajularamaram, Hyd.

NOTICE UNDER SECTION.452(1) & 461(1) OF THE HMC ACT

Notice No.05/UC/TPS/C26/GHMC/2022

Dt.30.06.2022

Sub: GHMC – T.P.Section – Circle No.26 –unauthorized construction in Plot No.439, Sy No. , Gajularamaram village –Notice under Section.452(1)/ & 461(1) of the HMC Act – Issued – Regarding.

Ref: 1. This office permit No. ____________.
2. NGT Case. No: 17/2022

* * * * * *

With reference to the above cited, it has come to the notice of the undersigned that you have made following unauthorised construction on Forest Land/ Nala Land of Plot no 439, Sy No. , Gajularamaram, made there under as given below:

Details of the unauthorized constructions.

You have unauthorizedly constructed G+1.

The aforesaid constructions are made in Forest Land / Nala Land .Therefore, you are hereby directed to show sufficient cause by a statement in writing or by an agent duly authorized by you in this behalf why the above unauthorized construction shall not be removed, or pull down. Further you hereby directed to stop the work forthwith. Please appear before the Deputy City Planner on 7.7.2022 at10.30 or submit a reply within (7) days from the date of receipt of this notice failing which further action will be taken to/ remove, alter or pull down unauthorized construction and expenses thereof wil. be recovered from you / further action will be taken as per Section.596 / Section.461 (4) / Section.461-A of HMC Act.

Deputy City Planner,
Gajularamaram Circle-26, GHMC.

To
Sri /Smt Naveen,
Plot No 439,
Veenus Enclave Gajularamaram

వీనస్ ఎన్‌క్లేవ్ అక్రమ లేఅవుట్‌లో ఫారెస్ట్ భూమి కబ్జాపై జీహెచ్ఎంసి 22 నోటీసులలో ఒకటి..

**అధికారుల సహకారంతోనే ఫారెస్ట్ భూములు కబ్జాకు గురైనట్లు స్పష్టమవుతుంది.. వీనస్ ఎన్‌క్లేవ్, వోక్షిత ఎన్‌క్లేవ్, లేఅవుట్‌లో ఆక్రమణతో పాటు.. కొందరు మాజీ ప్రజాప్రతినిధుల గెస్ట్‌హౌస్ నిర్మాణాలు కూడా ఉన్నాయని నోటీసులు జారీచేసిన అధికారులు మూడేళ్ళుగా చర్యలు తీసుకోలేక పోవడం గమనార్హం.. ఎన్‌జిటి కోర్టు ఆదేశాలతో అయినా..! జిల్లా కలెక్టర్, అటవీశాఖ, జీహెచ్ఎంసి అధికారులు చర్యలు తీసుకుంటారా లేద..? వేచి చూద్దాం..**

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా కలెక్టర్, గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్–26,దూలపల్లి ఫారెస్ట్ అధికారుల సర్వే నివేదికలపై "నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్" కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.. కబ్జాలపై స్పష్టత లేని రిపోర్ట్‌ను "ఎన్‌జిటి"కి సమర్పించారని కోర్టు ఆగ్రహించింది.. ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకుని, సంబంధిత 8.11 హెక్టార్ల ఫారెస్ట్ భూమిని స్వాధీన పరచుకోవాలని, మాయమైన ఆ 18–34 ఎకరాల భూమిని గుర్తించి స్వాధీనం చేసుకోవాలని, మేడ్చల్ జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసి సర్కిల్–26, ఫారెస్ట్ అధికారులను ఎన్‌జిటి ఆదేశించింది..తదుపరి వాయిదా (జూన్ 16 వరకు) లోపు స్పష్టమైన నివేదిక సమర్పించకపోతే..! నిర్దిష్ట రుసుము చెల్లించిన తర్వాతనే నివేదికను స్వీకరిస్తామని మూడు శాఖలను ఎన్‌జిటి కోర్టు హెచ్చరించింది..

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

Office of the Deputy City Planner,
Circle No.26, Kukatpally Zone,
Gajularamaram, Hyd.

NOTICE UNDER SECTION.452(1) & 461(1) OF THE HMC ACT

Notice No.09/UC/TPS/C26/GHMC/2022

Dt.30.06.2022

Sub: GHMC – T.P.Section – Circle No.26 –unauthorized construction in Plot No. , Sy No. 19 , Gajularamaram village –Notice under Section.452(1)/ & 461(1) of the HMC Act – Issued – Regarding.

Ref: 1. This office permit No. ____________.
2. NGT Case. No: 17/2022

* * * * * *

With reference to the above cited, it has come to the notice of the undersigned that you have made following unauthorised construction on Forest Land/ Nala Land of , Sy No.19 , Gajularamaram, made there under as given below:

Details of the unauthorized constructions.

You have unauthorizedly constructed shed.

The aforesaid constructions are made in Forest Land / Nala Land .Therefore, you are hereby directed to show sufficient cause by a statement in writing or by an agent duly authorized by you in this behalf why the above unauthorized construction shall not be removed, or pull down. Further you hereby directed to stop the work forthwith. Please appear before the Deputy City Planner on 7.7.2022 at10.30 or submit a reply within (7) days from the date of receipt of this notice failing which further action will be taken to/ remove, alter or pull down unauthorized construction and expenses thereof wil. be recovered from you / further action will be taken as per Section.596 / Section.461 (4) / Section.461-A of HMC Act.

Deputy City Planner,
Gajularamaram Circle-26, GHMC.

To
Sri /Smt K.Lingam,
Sy.No 19 Lalsabguda
Gajularamaram.

9491134564

ఫారెస్ట్ భూమిలో గెస్ట్‌హౌస్ నిర్మాణాలకు జీహెచ్ఎంసి ఇచ్చిన నోటీసు..

## గతంలో కబ్జాలపై సర్వేకి.. అటవీశాఖ ఫిర్యాదులు.. రెవెన్యూ బేఖాతర్..

గాజులరామారం సర్వే నెం.19 ఫారెస్ట్ భూముల కబ్జాలపై రెవెన్యూ, అటవీశాఖ, జీహెచ్ఎంసి అధికారుల వైఫల్యానికి నిదర్శనం.. ఫారెస్ట్ భూముల కబ్జా వ్యవహారం "నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్" కోర్టుకు వెళ్ళడమే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో..! కొందరు అవినీతి అధికారుల చేతివాటానికి ఈ ఫారెస్ట్ భూములు కబ్జాలకు. గురయ్యాయి.. అటవీశాఖ శాఖ అధికారులు 2019–21 లో అప్పటి ఎఫ్ఆర్ఓ (ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్) కబ్జాకు గురైన అటవీ భూమిని సర్వేచేసి, కనిపెట్టాలని, స్థానిక రెవెన్యూ అధికారులతో పాటు, జిల్లా కలెక్టర్‌కి పలుమార్లు లేఖను సమర్పించారు.. అయినప్పటికీ స్పందించలేదని "ఓ ఆంగ్ల పత్రికకి(2020–21) ఇచ్చిన ఇంటర్వ్యూలో" అప్పటి ఎఫ్ఆర్ఓ (అటవీశాఖ అధికారి) స్పష్టంగా ర్కొన్నారు..

## కలెక్టర్ నివేదికపై "ఎన్‌జిటి" అసంతృప్తి..

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టుకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ సమర్పించిన నివేదిక.. కేవలం మొక్కుబడి రిపోర్ట్‌గానే తేటతెల్లం అయింది.. సర్వే నెంబర్.19 అటవీశాఖ భూమిలో సుమారు 52 ఎకరాలు కబ్జాకు గురైనట్లు స్థానికులు ఆరోపించగా..! దాదాపు 40 ఎకరాలు ఆక్రమణలో ఉన్నట్లు, ఎన్‌జిటి కి దాఖలు చేసిన జిల్లా కలెక్టర్ నివేదిక నిర్ధారించింది.. 8.11 హెక్టార్లు (20.02 ఎకరాలు) గుర్తించామని నివేదికలో పేర్కొన్న కలెక్టర్..! మరో 18–34 ఎకరాలు కనిపించడం లేదని కలెక్టర్ రిపోర్ట్‌లో వివరించారు.. అయితే గుర్తించిన కబ్జాలపై చర్యలు తీసుకున్నారా..? లేదా..? సంబంధిత ఫారెస్ట్ భూమిని స్వాధీన పరచుకున్నట్లు నివేదికలో ఎక్కడా పేర్కొన లేదు ఎందుకని "నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్" ప్రశ్నించింది.. వెంటనే చర్యలు తీసుకుని, భూమిని స్వాధీనం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి, అటవీశాఖ, జీహెచ్ఎంసి అధికారులను ఎన్‌జిటి ఆదేశించింది..

## కబ్జాలకు సహకరించారు..! చర్యలకు దూరంగా ఉంటున్నారు..!

గాజులరామారం గ్రామంలోని వీనస్ ఎన్‌క్లేవ్, వోక్షిత ఎన్‌క్లేవ్, వెంచర్‌లు అనధికారిక లేఅవుట్‌లు.. కాలంచెల్లిన గ్రామపంచాయతి లేఅవుట్‌లను సుమారు 35 సంవత్సరాల తర్వాత అక్రమంగా ప్లాట్‌లు చేసి విక్రయించారు.. ఆ సమయంలోనే ఈ అటవీశాఖ భూమి కబ్జాకు గురైందని స్థానికులు ఆరోపించారు.. వెంటనే అడ్డుకోవాల్సిన రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు ముడుపులతో మౌనం వహించగా..! అక్రమ లేఅవుట్‌లోని ప్లాట్‌లకి గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్–26 టౌన్‌ప్లానింగ్ అధికారులు అనుమతులు మంజూరు చేశారు.. "నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్" కబ్జాలపై విచారణకు ఆదేశించగా..! చేసిన తప్పులు

కప్పి పుచ్చుకునే విధంగా వ్యవహరించారు.. తీసుకున్న ముడుపులు, టౌన్‌ప్లానింగ్ అధికారులకు కళ్ళకు గంతలుగా మారాయి.. 2022 జూన్ 30న చట్టప్రకారం సెక్షన్‌లను పొందుపరిచి మరీ 22 అక్రమ నిర్మాణాలకు, 7 రోజుల సమయంతో షోకాజ్ నోటీసులు జారీచేసిన జీహెచ్ఎంసి సర్కిల్–26 టౌన్‌ప్లానింగ్ అధికారులు మూడేళ్ళు గడిచినా చర్యలు తీసుకోలేక పోయారు..


# నిరుద్యోగ యువత ఆర్థికాభివృద్ధికి..
# రాజీవ్ యువవికాస పథకం..

## తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క..



- జిల్లా కలెక్టర్‌లతో సోమవారం వీడియో సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం..
- రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాల యువతకు ప్రభుత్వం చేయూత..
- సుమారు 5 లక్షల యువతకు రాజీవ్ వికాస పథకం అందజేయనున్నట్లు వెల్లడి..
- వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని ఆదేశాలు..
- వీడియో సమీక్షలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..





వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 31:** రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి, తెలంగాణ జిల్లాల కలెక్టర్‌లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు.. రూ.50 వేల లోపు రుణానికి వంద శాతం మాఫీ.. రూ.1 లక్ష లోపు రుణానికి 90 శాతం మాఫీ.. రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ..రూ. 2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు..

### కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుంది..

రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ ద్వారా అందిస్తారని.. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని ఉపముఖ్యమంత్రి అన్నారు.. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు.. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు..

### వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా కలెక్టర్..

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని కూకట్పల్లి ఎమ్మార్వో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ గౌతం పాల్గొని మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.. జిహెచ్ఎంసి పరిధిలో వార్డుల వారీగా ప్రజా పాలన కేంద్రం ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.. జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 15,500 పైగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు రిజిస్టర్ అయ్యాయని కలెక్టర్ వివరించారు.. మూడు రోజులు వరుస సెలవులు వచ్చినందున గడువు ముగింపు తేదీ పెంచాలని కలెక్టర్ కోరారు.. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు.. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువవికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు.. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు.. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కూకట్‌పల్లి ఎమ్మార్వో స్వామి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# ప్రవీణ్ పగడాల కేసు సీబిఐకి ఇవ్వాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రవీణ్ పగడాల హత్య కేసును సిబిఐ తో విచారణ చేపట్టాలని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ అధ్యక్షుడు బిషప్ సంజయ్ ఆనంద్ డిమాండ్ చేశారు. న్యూ లైఫ్ బాప్టిస్ చర్చిలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిషప్ సంజయ్ ఆనంద్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల హత్యను ఆత్మహత్యగా కొందరు దున్నలు చిత్రీకరించి సోషల్ మీడియా, మీడియాలో పాస్టర్ ప్రవీణ్ మద్యం సేవించి బైక్ నడపడం వల్లనే యాక్సిడెంట్ కు గురి అయ్యి చనిపోయాడని చిత్రీకరిస్తున్నారు దీన్ని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పైన మాకు నమ్మకం లేదు ప్రవీణ్ ప్రగడల కేసును సిబిఐ కి అప్పగించి సమగ్ర విచారణ చేసి నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. పాస్టర్ ప్రవీణ్ హత్య విషయంలో సుప్రీంకోర్టు ను నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ ఆశ్రయిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి జనరల్ సెక్రెటరీ బక్క ఎల్లయ్య, మహిళ అధ్యక్షురాలు ప్రసన్న మేడ, ఉపేందర్, గొంగల సునీల్ తదితరులు హాజరయ్యారు.

# ఆధ్యాత్మికం : బతుకే ఓ పోరాటం.. ఉద్యోగం, వ్యాపారం, వ్యవసాయంపై శ్రీకృష్ణుడు చెప్పిన అద్భుత కథ..!





**హైదరాబాద్ పెన్ పవర్:**జీవితం పోరాటం లాంటిది. పోరాడితేనే జీవితంలో విజయం సాధిస్తాం.. కారణం లేకుండా ఎవరూ ఏ పనిచేయరు.. అనుకున్నది సాధించాలన్నా.. ఆదిశగా ప్రయత్నం చేయాలన్నా ఎంతోకొంత పోరాటం చేయాల్సిందే.. ఆ పోరాటంలో చాలామంది చాలా రకాలుగా విమమర్శిస్తుంటారు.. అయినా అలాంటివి పట్టించుకోకుండా మనకున్న లక్ష్యాన్ని సాధించుకోవాలి.. ఉద్యోగం.. వ్యాపారం.. వ్యవసాయం ఇలా ఏది నిర్దేశించుకున్న మన గోల్?ను రీచ్? అవ్వాలి కదా..! ఇదే విషయంలో శ్రీకృష్ణుడు.. అర్జునుడికి చెప్పిన ధర్మశాస్త్రాన్ని ఒకసారి తెలుసుకుందాం. . .

త్యక్త్వోత్తిష్ఠ అని లెమ్మని నిద్ర నుంచి లేపిన తరువాత ఏం చెయ్యాలో కూడా చెప్పాడు కృష్ణుడు. నిద్రిస్తున్నవారిని కారణం లేకుండా లేపకూడదు అని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. ఆ కారణం 'యుద్ధాయ కృతనిశ్చయః" అంటే యుద్ధం చేయటానికి గట్టిగా నిశ్చయించుకోమనటం అదే చెప్పాడు. ఏదైనా ఇతరులని చెయ్యమని చెప్పటానికి ఒక కారణం ఉండాలి. అదే విధంగా ఒక వ్యక్తికి ప్రేరణనిచ్చిన తరువాత ఏం చెయ్యాలో చెప్పకపోతే ఆ వ్యక్తి ఏం చెయ్యాలో తెలియక విలవిలలాడిపోవటం జరుగుతుంది. అందుకే కృష్ణుడు అర్జునుణ్ణి హృదయ దౌర్భల్యం వదిలి లెమ్మని చెప్పాక కర్తవ్యం బోధిస్తున్నాడు. అర్జునుడు యుద్ధభూమికి వచ్చింది యుద్ధం చేయటానికి, వచ్చాక ఎవరో ఏదో అంటారని, ఎవరికో ఏదో అవుతుందని, సందేహించటం ఎందుకు? అని ప్రశ్నిస్తాడు శ్రీకృష్ణుడు. ఆ ఆలోచన అనవసరం అని కృష్ణుడు అర్జునుణ్ణి నెపంగా చేసుకుని చెప్పిన మాటలు ఈనాడు మనందరికి వర్తిస్తాయి. గిట్టనివారు ఏదో అంటారు అన్నాడు అర్జునుడు. "వాళ్ళు నువ్వు ఏం చేసినా ప్రతికూలంగానే మాట్లాడుతారు. అది వాళ్ళ నిశ్చయం. వాళ్ళని మెప్పించటం... వాళ్ళ మెప్పుదల పొందటం జరిగే పని కాదు. అవాచ్యాలు (నోటితో పలకటానికి తగనివి) పలుకుతూనే ఉంటారు. నిందిస్తూనే ఉంటారు. నీ సమర్థతని కూడా తప్పు పడతారు." అంటాడు కృష్ణుడు.

ఇది ఈనాటికి కూడా నిజమే కదా. విమర్శించే వారు ఏం చేసినా విమర్శిస్తారు. వాళ్ళ పని అదే. మనకి ఒక సామెత ఉంది, కొంచెం మొరటు. కానీ, ఎన్నో సందర్భాలలో నిజమే కదా అనిపిస్తుంది. అది "అత్తా, నీ కొంగు తొలగిందన్నా తప్పే.... తొలగలేదన్నా తప్పే" అన్నది. తప్పు పట్టటానికి సిద్ధంగా ఉన్నవారికి ఏదైనా ఆయుధమే. అయితే అటువంటి సమయాల్లో ఏం చెయ్యాలి? దీనికి సరైన సమాధానం చెపుతున్నాడు జగద్గురువు. "ఎట్లాగు ఏం చేసినా విమర్శిస్తారు కనుక... వాళ్ళని, వాళ్ళ మాటలని పట్టించుకోకుండా నువ్వు చెయ్యదలచింది. ..చెయ్యవలసినది చేసెయ్యటమే కర్తవ్య నిర్వహణ ప్రధానం." అర్జునుడు ఆ ప్రదేశంలో నిలబడింది తన ధర్మ నిర్వహణ అయిన యుద్ధం చేయటం కోసం. యుద్ధం ధర్మమా? అది హింస కదా... అనే మీమాంస ఒడ్డున కూర్చున్న వాళ్ళకి రావటం సహజం. అర్జునుడు క్షత్రియుడు. శత్రురాజుల మీద యుద్ధం చేసి ధర్మాన్ని నిలబెట్టటం అతడి విధ్యుక్త ధర్మం. లేకపోతే ధర్మహాని, లేదా హింస జరుగుతుంది. ఈ మాట అందరికి సంబంధించింది. వాస్తవానికి జీవితం ఒక యుద్ధం. ఇది నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. ఆద్యంతాలు లేవు. దానిలో పాల్గొని తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించటం ప్రతి జీవికి, ముఖ్యంగా ప్రతి మానవుడికి కర్తవ్యం. యుద్ధం చేయటం ప్రధానం కానీ, గెలుపు ఓటమీ కాదు. ఎందుకు? అంటే యుద్ధభూమిలో అంటే జీవితంలో ఉన్నాం కదా. అంతే జీవితాన్ని జీవించాలి. అంతే కాని, ఇందులో విజయం లభిస్తుందా? లేదా అని నిర్ణయించుకొని జీవించటం ప్రారంభించం కదా. ఎవరు ఏ పని చేసినా అది పూర్తి చేయాలనే ఆశతో. చేస్తామనే నమ్మకంతో చేస్తారు. అంతే కానీ లెక్కలు వేసి, బేరీజు వేసి చెయ్యరు. అట్లా అయితే సమయం అంతా దానికే సరిపోతుంది

రణరంగంలో కాని, జీవిత రణరంగంలో కానీ ఇరు పక్షాలకి విజయం లభించదు అని తెలుసు కదా. అయినా వెనుకంజ వేయక ముందుకి సాగుతూనే ఉంటారు. ఫలితం పొందటంలో కాకపోయినా. అలుపెరగక పోరాడటంలో సఫలీకృతులౌతారు.

ఈ పోరాటం అన్ని రంగాలలోనూ నిరంతరం కొనసాగుతూ ఉంటుంది. మాతృ గర్భం నుండి వెలికి రాపటం దగ్గర నుండి, చిట్టచివరి ఊపిరి వరకు ప్రతి జీవి చేసే పని పోరాటమే.. చిన్నతనంలో చదువుతో, తరువాత ఉద్యోగంతో, కుటుంబ సమస్యలతో, సమాజంతో, బంధువులతో, ఆరోగ్యంతో... ఇలా ఎప్పటికప్పుడు ఏదో ఒకదానితో పోరాటం సాగుతూనే ఉంటుంది.

**ఒక్క సారి పోరాటం ఆగితే ఇంకా ఏముంది?**


వందేళ్లు బ్రతికినా, ఏదో అనారోగ్యం వస్తే ఊపిరి కోసం ప్రాణి కొట్టు మిట్టాడుతూ ఉంటుంది చివరి క్షణం వరకు. అది జీవ లక్షణం. వృత్తి ఉద్యోగాలు లాభసాటిగా సాగకపోయినా వాటిని వదిలిపెట్టకుండా చేస్తూనే ఉంటారు. ఓపిక లేకపోయినా ఏదో ఒకటి చేస్తూనే ఉంటారు. 'అవసరం లేకపోయినా ఎందుకు చేస్తారు?' అని అడిగితే. 'ఊరుకోలేము కదా' అనే సమాధానం వస్తుంది. అదే ఒక రైతుని అడగండి. 'లాభం లేకపోగా నష్టం వస్తోంది కదా, వ్యవసాయం ఎందుకు చేస్తున్నావు?' అని. 'అలవాటు, చెయ్యకుండా ఉండలేను' అని సమాధానం చెబుతాడు.

'జీతం సరిగ్గా ఇవ్వటం లేదు కదా, ఉద్యోగం మానెయ్యకూడదు?' అని అడిగితే, 'ఊరికే ఎందుకు కూర్చోటం? ఎప్పుడో అప్పుడు ఇస్తారుగా' అనే సమాధానం వింటాం. తమకు తెలిసిన దానిని, తమ కర్తవ్యం అనుకున్న దానిని లాభ నష్టాలు, జయాపజయాల ప్రమేయం లేకుండా చేస్తూ ఉండటం చూస్తాం. అది కర్తవ్య నిష్ఠ అంటే. జీవన రణరంగంలో అలుపెరగక పోరాడటమే జీవన సాఫల్యం. ఎన్నికలలో నిలబడే అభ్యర్థులు అందరూ గెలవరు. కొంతమందికి గెలవరు అని కూడా తెలుసు. అయినా ఎందుకు నిలబడతారు? ఎన్నికలలో నిలబడటానికి తమకి ఉన్న అధికారాన్ని, అర్హతని నిరూపించుకోవటానికి మాత్రమే. అందుకే కృష్ణుడు అర్జునుణ్ణి యుద్ధం చెయ్యటానికి నిశ్చయం చేసుకోమన్నాడు. మనం కూడా పాటించవలసింది అదే..

# ఎంతకు తెగించార్రా.. నీచులు.. దైవదర్శనానికి వచ్చిన మహిళపై సామూహిక అత్యాచారం

- **పోలీసుల అదుపులో ఆరుగురు యువకులు**
- **పరారీలో ఇద్దరు**
- **నాగర్‌కర్నూల్‌జిల్లాలో ఘటన**

**హైదరాబాద్ పెన్ పవర్:** దైవ దర్శనానికి వచ్చిన యువతిపై 8 మంది యువకులు సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. నాగర్‌కర్నూల్‌జిల్లాలో ఈ ఘటన జరిగింది. ఊర్కొండ మండలం ఊర్కొండపేట లోని ఆలయానికి మహబూబ్‌నగర్‌జిల్లాకు చెందిన ఓ యువతి బంధువులతో కలిసి నిన్న సాయంత్రం వచ్చారు. దైవ దర్శనం అనంతరం టెంపుల్‌దగ్గర రాత్రి నిద్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో యువతి కాలకృత్యాల కోసం సమీప గుట్ట ప్రాంతంలోకి వెళ్లగా, అక్కడ మాటువేసిన యువకులు ఆమెను అడ్డుకున్నారు. యువతి బంధువుపై దాడిచేసి చేతులు కట్టేశారు. ఆమెను బలవంతంగా సమీపంలోని గుట్ట ప్రాంతంలోకి తీసుకెళ్లి సామూహిక లైంగికదాడి చేశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. నిందితులను ఊర్కొండపేట గ్రామానికి చెందిన ఎనిమిది మందిగా గుర్తించారు. వారిలో ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన ఇద్దరి కోసం గాలిస్తున్నారు.




# కథా 'నాయకులు'.. పాలిటిక్స్ టు సిల్వర్ స్క్రీన్

- లీడర్లే హీరోలు.. మారుతున్న ట్రెండ్
- మంత్రి కొండా ఫ్యామిలీ జీవిత కథతో కొండా!
- ఎమ్మెల్సీ అద్దంకి హీరోగా ఇండియా ఫైల్స్
- మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కథే 'ఏ లవ్ ఆఫ్ వార్'








**హైదరాబాద్ పెన్ పవర్:**నిత్యం ప్రజల్లో ఉంటున్న నాయకులు రీల్ హీరోలుగా మారుతున్నారు. ఎన్టీఆర్, ఎమ్జీఆర్, రామకష్ణహెగ్డే, కృష్ణ, జయలలిత, దాసరి నారాయణరావు, రామానాయుడు, హరికృష్ణ, జయప్రద, జయసుధ, మోహన్ బాబు, శారద, మురళీమోహన్, కృష్ణంరాజు, విజయశాంతి, బాలకృష్ణ, కోట శ్రీనివాసరావు, బాబు మోహన్, చిరంజీవి, రోజా, పవన్ కల్యాణ్, సురేశ్ గోపి ఇలా ఎందరో నటీనటులు రీల్ లైఫ్ వదిలి పాలిటిక్స్ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఇప్పుడు ట్రెండ్ మారిపోయింది. పొలిటికల్ లీడర్లు, వారి జీవిత కథలే సినిమాలుగా రూపుదిద్దుకుంటున్నాయి. వారి జీవిత కథలు సినిమాలుగా మారుతున్నాయి. రాంగోపాల్ వర్మ దర్శకత్వం వహించిన సినిమా కొండా. కొండా మురళి రాజకీయ నేపథ్యం ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. మంత్రి కొండా సురేఖ దంపతుల కథే ఈ సినిమా. ఈ సినిమాను కొండా మురళి, సురేఖ దంపతుల కుమార్తె సుస్మితా పటేల్ నిర్మించారు. కాంగ్రెస్ నాయకుడు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హీరోగా వస్తున్న ఇండియా ఫైల్స్. ఈ సినిమా ఐదు భాషల్లో విడుదల కానుంది. పాన్ ఇండియా మూవీగా వస్తున్న ఈ సినిమా వచ్చే నెలలో విడుదలయ్యే అవకాశం ఉంది. ఆ సినిమాలో అద్దంకి దయాకర్ అనే రోల్ లోనే ఎమ్మెల్సీ నటించారు. దయాకర్ సెమీ బయోగ్రఫీ చిత్రంగా ఈ సినిమా తెరకెక్కింది. ఈ సినిమాలో ఇంద్రజ హీరోయిన్ గా నటించింది. సుమన్, సితార, శుభలేఖ సుధాకర్ కూడా ఈ సినిమాల్లో కనిపిస్తారు. పదివేల సంవత్సరాల చరిత్ర ఈ సినిమాలో ఉంటుందంటున్నారు అద్దంకి దయాకర్. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి బయోగ్రఫీ ఆధారంగా మరో సినిమా తెరకెక్కుతోంది. 'జగ్గారెడ్డి.. ఎ వార్ ఆఫ్ లవ్' అనే సినిమాకు సంబంధించిన ఆఫీసును ఉగాది రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా తాను విద్యార్థి దశ నుంచి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని అన్నారు. ఈ సినిమాలో జగ్గారెడ్డి స్వయంగా నటిస్తున్నారు. ఇందుకోసం ఆయన డైలీ ప్రిపేర్ అవుతున్నారు కూడా. సినిమా గురించి ఆయన మాట్లాడుతూ. 'సినీ హీరోలు ఎవరో రాసిన కథల్లో నటిస్తుంటారు. ఆయా సినిమాల్లో పోలీసులను కొట్టినట్లు.. వారితో ఫైటింగ్ చేసినట్లు నటన చేస్తుంటారు. కానీ ఇవ న్నీ నేను నా నిజజీవితంలో చేశా! నా రాజకీయ జీవిత కథను నేనే రాసుకున్నా!' అని చెప్పారు. రాజకీయాల్లో తాను పోషించిన పాత్ర, సాధించిన విజయాలను ఈ సినిమాలో చూపించనున్నట్లు తెలిపారు. "నా రాజకీయ జీవితానికి సంబంధించి కథ, స్క్రీన్ప్లే, డైరెక్షన్ అంతా నాదే.' అని జగ్గారెడ్డి చెబుతున్నారు. ఈ సినిమాకు రామానుజం దర్శకత్వం వహిస్తుండగా.. జగ్గారెడ్డి కూతురు జయలక్ష్మి రెడ్డి, కుమారుడు తూర్పు దత్తసాయి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. అయితే మన మధ్యలో ఉన్న నాయకులే సిల్వర్ స్క్రీన్ పై దర్శనమిస్తుండటం ఏదో కొత్తగా అనిపిస్తుంది.

# హేయ్.. ఏప్రిల్ ఫూల్ ఎప్పుడు.. ఎలా పుట్టింది.. ఎందుకింత పాపులర్..?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఏప్రిల్ ఫస్ట్ వచ్చిందంటే చాలు... జనాలు చాలా జాగ్రత్తగా మెలుగుగారు. ఎందుకంటే.. తోటి ఉద్యోగులు.. ఇంట్లో వారు.. బంధువులు.. స్నేహితులు.. ఇలా మనకు తెలిసిన వారందరు ఎక్కడ ఫూల్స్‌ను చేస్తారోనని అప్రమత్తంగా ఉంటారు.. ఎంత జాగ్రత్తగా ఉన్నా చాలామంది ఫూల్స్ అవుతుంటారు.. అందుకు ఏప్రిల్ ఫస్ట్ .. ఫూల్స్ డే స్పెషల్ ప్రత్యేక కథనం..

ఏప్రిల్ ఫస్ట్ ... ఆ రోజు... ఫూల్స్ డే... ఉన్నవి, లేనివి ఎక్కడెక్కడివో కథలు చెప్పి పక్కోళ్లను ఆటపట్టించి, వాళ్లు దాన్ని నమ్మేసరికి 'హేయ్..ఏప్రిల్ ఫూల్..' అని అరవడమే ఏప్రిల్ ఫస్ట్ స్పెషల్. ఏప్రిల్ ఫస్ట్ ... ఫూల్స్ డే గురించి కొన్ని ముచ్చట్లు చెప్పుకుందాం..

**ఎందుకు ఏప్రిల్ ఫూల్...**

ఏప్రిల్ ఒకటిన జనాలను ఆటపట్టించి ఫూల్స్ చేయడమనేది ఎలా వచ్చిందన్న దానిపై చాలా కథలు ఉన్నాయి. అందరూ నిజమని నమ్మేది మాత్రం ఒకటి ఉంది. 1582లో జూలియన్ క్యాలెండర్ నుంచి జార్జియన్ క్యాలెండర్ వైపునకు సమాజం మారింది. జార్జియన్ క్యాలెండర్లో కొత్త సంవత్సరం జనవరి 1న ఉంటుంది. జూలియన్ క్యాలెండర్లో ఇది ఏప్రిల్ 1. అయితే ఈ కొత్త క్యాలెండరు ఇంకా అలవాటు పడని కొంతమంది జనం మాత్రం ఏప్రిల్ ఒకటినే కొత్త సంవత్సర వేడుకలు జరుపుకుంటే...ఏయ్.. ఏప్రిల్ ఫూల్స్... అని ఆట పట్టించారట. అప్పట్నుంచి ఏప్రిల్ ఒకటిన ఏప్రిల్ ఫూల్స్ అనటం కామన్ అయిందని చెప్పుకుంటారు. అందుకే ప్రపంచమంతటా ఏప్రిల్ ఫస్ట్? ను ఫూల్ డేగా సెలబ్రేట్ చేస్తుంటారు

**ఇప్పటికి పాపులర్? ..!**

'ఏప్రిల్ ఫూల్' అని ఆటపట్టించడంలో పిల్లలు నెంబర్ వన్ ఉంటారు. ఏ తరం పిల్లలకైనా ఇది రొటీన్. 'నీ మీద బల్లి పడింది', 'ఆ షర్ట్ మీద రంగేంటి?', 'పెన్ ఇంకు పడింది' అని రకరకాల ప్రాంక్స్ చేసి ఏప్రిల్ ఫూల్ ఆటలు ఆడుతుంటారు పిల్లలు. ఒకరిని ఏప్రిల్ ఫూల్ చేయడానికి వాళ్లకంటూ కొన్ని ప్లాన్లు ఉంటాయి. ముందుగా ఎవరిని ఫూల్ చెయ్యాలో వారిని దూరం నుంచి పసిగట్టి అప్పటికప్పుడు పైన చెప్పిన మాటలే ఏదో ఒకటి రెడీ చేసుకుంటారు. వాళ్లు దగ్గరికి రాగానే ఆ మాటను అనేస్తారు. వాళ్లు నిజమేనేమో అని నమ్మేసరికి, 'ఏప్రిల్ ఫూల్' అని గట్టిగా అరుస్తారు. దీన్నంతా ఒక ఆటలా, కనిపించిన ఫ్రెండ్స్ అందరితో ఆడేస్తూ ఉంటారు. ఏప్రిల్ ఒకటంటే పిల్లలకు పెద్ద సరదా. ఇంకొందరు పిల్లలైతే ఏకంగా నెలంతా 'ఏప్రిల్ ఫూల్' ఆటలోనే మునిగి తేలుతుంటారు

**స్టార్టప్ కంపెనీల స్ట్రాటజీ**

'ఏప్రిల్ ఫూల్ డే'ని సరిగ్గా వాడుకున్నదంటే స్టార్టప్ కంపెనీలనే చెప్పాలి. 'ఓయో, ఓలా, అర్బన్ లాడర్' లాంటి సంస్థలు ఈ రోజుని తమ బ్రాండింగ్ కోసం బాగా వాడుకున్నాయి. 'ఓయో' స్మార్ట్ కాయిన్స్ తీసుకొస్తున్నట్టు ఆట పట్టించింది. 'ఇది తింటే మీ వయసు తగ్గిపోతుంది' అని ఊబర్ ఈట్స్ సోషల్ మీడియాలో చేసిన ఏప్రిల్ ఫూల్ యాడ్ సూపర్? హిట్ అయింది. ఈ యాడ్స్ అంతకుముందు అసలు పరిచయమే లేని కంపెనీలు కూడా కొన్ని వెలుగులోకి వచ్చాయి. స్టార్టప్ కంపెనీ స్ట్రాటజీల్లో ఏప్రిల్ ఒకటిని వాడుకోవడం కూడా ఒకటి.

## ఖమ్మం జిల్లాలో తీవ్ర విషాదం... చెరువులోకి దిగి తండ్రీ, కొడుకు మృతి



హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. బోనకల్ మండలంలో తండ్రి ప్రమాదవశాత్తు చెరువులో పడిపోగా, అతడిని రక్షించే ప్రయత్నంలో కుమారుడు కూడా మృతి చెందాడు. ఈ దుర్ఘటన సోమవారం బోనకల్ మండలం పరిధిలోని ఆలపాడు గ్రామంలో జరిగింది. ఆలపాడు గ్రామానికి చెందిన పఠాన్ యూసుఫ్ ఖాన్ గ్రామంలోని చెరువులోకి దిగగా, ప్రమాదవశాత్తూ పట్టు కోల్పోయి నీటిలో మునిగిపోయాడు. ఈ విషయాన్ని గమనించిన కుమారుడు పఠాన్ కరీముల్లా ఖాన్ తన తండ్రిని కాపాడేందుకు చెరువులోకి దిగాడు. దురదృష్టవశాత్తు, తండ్రితో పాటు కుమారుడు కూడా నీట మునిగి మరణించాడు. రంజాన్ పండుగ రోజున తండ్రీకొడుకులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

- మొదటి పేజీ తరువాయి

తెలిపారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ బొక్కలగడ్డ ఈద్గా ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా రాష్ట్రంలోని ఈద్గాలు, మసీదులు ముస్లింలతో కిక్కిరిసి పోయాయి. ప్రార్థనల కోసం పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## కిష్టపురంలో రెండు వర్గాల ఘర్షణ

హైదరాబాద్ పెన్ పవర్: సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం క్రిష్ట పురం గ్రామం లో అధికార పార్టీ కి చెందిన ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ ఘర్షణలు లో ఐదు బైకులు, ఇళ్లలో ఉన్నఫర్నిచర్ ధ్వంసం అయ్యాయి. ఐదుగురికి గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రి కి తరలించారు. పోలీసులు గ్రామం లో పికెటింగ్ నిర్వహించారు. ఆదివారం సీఎం సభకి కార్యకర్తలను తరలించే విషయంలో ఇద్దరు యువకుల మధ్య జరిగిన గొడవ పెరిగి పెద్దదై రెండు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. పాత కక్షల కారణంమే గొడవకు దారి తీసినట్టు సమాచారం. ఈ ఘర్షణలు కూడా రెండు ముస్లిం వర్గముల మధ్య జరిగింది.

## హైదరాబాద్ ముందు న్యూయార్క్ ఎందుకూ పనికిరాదు: హీరోయిన్ లయ



హైదరాబాద్ పెన్ పవర్:తెలుగు రాష్ట్రాల నుంచి ఇండస్ట్రీకి వచ్చి స్టార్ హీరోయిన్ హోదా అందుకున్న వెటరన్ హీరోయిన్ లయ గురించి టాలీవుడ్ ఆడియన్స్ కి కొత్తగా తెలియజేయాల్సిన అవసరం లేదు. అయితే నటి లయ పెళ్లయిన తర్వాత తన భర్తతో కలిసి విదేశాలలో సెటిల్ అయిపోయింది. దీంతో ఆ తర్వాత మళ్ళీ తెలుగు సినిమాల్లో నటించలేదు. అయితే ఆమధ్య తెలుగులో "అమర్ అక్బర్ ఆంటోని" సినిమాలో చిన్న కామియో రోల్ లో కనిపించింది. కానీ ఈ సినిమా పెద్దగా ఆడకపోవడంతో గుర్తింపు రాలేదు.
అయితే ఇటీవలే న్యూయార్క్ నుంచి హైదరాబాద్ కి షిఫ్ట్ అయిన నటి లయ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. హైదరాబాద్ ఇంతకు ముందులా అస్సలు లేదని చాలా డెవలప్ అయ్యిందని తెలిపింది. అలాగే హైదరాబాద్ ముందు న్యూయార్క్ ఎందుకూ పనికిరాదని ఐ లవ్ హైదరాబాద్ అని అభిప్రాయం వ్యక్తం చేసింది. హైదరాబాద్ రోడ్ల మీద వెళుతుంటే పెద్ద బిల్డింగులు, ఫ్లైఓవర్లు భలే ఫీల్ ఉంటుందని కానీ ఈ ఫీల్ అమెరికాలోని న్యూయార్క్, డౌన్ టౌన్, లాస్ ఏంజిలిస్ తదితర సిటీలలో తిరిగినా కూడా రాదని చెప్పుకొచ్చింది. అలాగే ఇక్కడ కాస్ట్ ఆఫ్ లివింగ్ కూడా తక్కువగానే ఉంటుందని చెప్పుకొచ్చింది.
ఈ విషయం ఇలా ఉండగా నటి లయ మళ్ళీ సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా కొందరు దర్శకనిర్మాతలు సీరియల్స్, సినిమాల్లో ఆర్టిస్ట్ పాత్రలు ఆఫర్ చేస్తున్నట్లు సమాచారం. కానీ లయ మాత్రం మంచి ఫ్యామిలీ ఓరియెంటెడ్ స్టోరీ సీరియల్ లో నటించేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నట్లు టాక్ వినిపిస్తోంది.

# బండ్లు, కార్లకు చలాన్లు చెల్లించకపోతే.. డ్రైవింగ్ లైసెన్స్ రద్దు.. ఇన్సూరెన్స్ డబుల్..!



హైదరాబాద్ పెన్ పవర్: దేశంలో ట్రాఫిక్ రూల్స్ పాటించని వ్యక్తులకు అధికారులు ఫైన్స్ విధిస్తుంటారని మనకు తెలుసు. ఈ క్రమంలో హెల్మెట్ ధరించకపోయినా, లైసెన్సు లేకున్నా లేదా మరే ఇతర ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అధికారులకు దొరికినప్పుడు వారిపై ఇ-చలాన్లు విధించటం సర్వసాధారణం. అయితే వీటిని ప్రజలు చాలా లైట్ తీసుకుంటున్నారని అధికారులు గుర్తించారు. చాలా రాష్ట్రాల్లో దాదాపు 40 శాతం చలాన్లకు మాత్రమే వసూళ్లు జరుగుతున్నట్లు తేలింది.
వాహనదారులు చలాన్ల చెల్లింపులో నిర్లక్ష్యాన్ని తగ్గించేందుకు కొత్త రూల్స్ వాహన చట్టంలో తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటి కింద మూడు నెలల కంటే ఎక్కువ కాలం నుంచి చెల్లించకుండా ఉంటే వారి డ్రైవింగ్ లైసెన్స్ తాత్కాలికంగా రద్దు చేయాలని నిర్ణయించారు. ఒక ఆర్థిక సంవత్సరంలో రెడ్ సిగ్నల్ జంప్ చేస్తూ మూడు సార్లు దొరికినా లేక ప్రమాదకరంగా డ్రైవింగ్ చేస్తే కూడా వారి లైసెన్సును రద్దు చేసే ప్రణాళికలను తీసుకొస్తున్నారు. అలాగే ట్రాఫిక్ చలాన్లను వ్యక్తి వాహన ఇన్సూరెన్స్ ప్రీమియంకి కూడా లింక్ చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.
గత ఆర్థిక సంవత్సరంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ చెల్లించని ట్రాఫిక్ చలాన్లు ఉన్న వ్యక్తులు లేదా డ్రైవర్ల నుంచి అధిక ఇన్సూరెన్స్ ప్రీమియం వసూలు చేయాలనే ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇలా చేయటం ద్వారా వ్యక్తులు సకాలంలో తమ పెండింగ్ చలాన్లను చెల్లించేలా చేయాలని చూస్తోంది. సెంట్రల్ మోటార్ వాహనాల చట్టంలో చూపిన ఎలక్ట్రానిక్ మానిటరింగ్ పద్ధతులు ఎంత సమర్థవంతంగా అమలు చేయబడుతున్నాయో తెలపాలని సుప్రీం కోర్టు ఇటీవల దేశంలోని 23 రాష్ట్రాలతో పాటు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలను ఆదేశించింది.
వసూళ్ల గణాంకాలను పరిశీలిస్తే మొత్తం ఇష్యూ చేసిన చలాన్లలో సగటున 40 శాతం మాత్రమే వసూలు అవుతున్నట్లు తేలింది. ముందుగా దేశ రాజధాని ఢిల్లీలో అత్యల్పంగా 14 శాతం రికవరీ రేటు ఉండగా దీని తర్వాత కర్ణాటకలో 21 శాతం, తమిళనాడు-యూపీలో 27 శాతం రికవరీ ఉన్నట్లు తేలింది. అలాగే మహారాష్ట్ర హర్యానాలో అత్యధికంగా 62 నుంచి 76 శాతం చెలాన్ల రికవరీ రేటు ఉన్నట్లు వెల్లడైంది. అంటే త్వరలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో కూడా చలాన్ల రికవరీ డ్రైవ్ స్టార్ట్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. గతంలో మాదిరిగా ప్రభుత్వం డిస్కౌంట్లు ప్రకటించే వరకు ఆగకుండా ముందుగానే తమ వాహనాలపై పెండింగ్ చెలాన్లను క్లియర్ చేసుకోవటం ఉత్తమం.
ట్రాఫిక్ రూల్స్ పాటించనందుకు హైదరాబాదులో కొత్త పెనాల్టీలు ఇవే..

- మద్యం తాగి వాహనం నడిపితే రూ.10 వేల వరకు జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష
- హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే రూ.వెయ్యి జరిమానా లేదా 3 నెలల జైలు శిక్ష
- సీట్ బెల్టు ధరించకుండా డ్రైవింగ్ చేస్తే రూ.వెయ్యి జరిమానా
- డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగిస్తే రూ.5 వేలు జరిమానా
- వ్యాలీడ్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే రూ.5 వేలు జరిమానా
- ట్రిపుల్ రైడింగ్ చేస్తే రూ.వెయ్యి జరిమానా
- సరైన ఇన్సూరెన్స్ పత్రాలు లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ.2-4వేలు జరిమానా
- పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుండా వాహనం నడిపితే రూ.10 వేలు జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష
- ప్రమాదకరంగా ర్యాష్ డ్రైవింగ్ చేస్తే రూ.5 వేలు జరిమానా
- ఎమర్జెన్సీ వాహనాలకు దారి ఇవ్వకపోతే రూ.10 వేలు జరిమానా
- ఓవర్ స్పీడ్ గా వాహనాలను నడిపితే రూ.5 వేలు జరిమానా

# ఆదే మూర్ఖత్వం ప్రదర్శించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**హుజుర్నగర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మండిపడ్డారు.జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ భాషలో ఎలాంటి మార్పు రాలేదు. సీఎం అనే సోయిలేకుండా దిగజారుడు వ్యాఖ్యలు. ఆయన భాష తీరే ఆయనను బొందపెడుతుంది. ఆదే భాష అవే పదాలు.. ముఖ్యమంత్రి స్థాయి వచ్చిన మూర్ఖత్వం మారడం లేదని అన్నారు.



పచ్చి అబద్దాలు.. అవే అర్థం లేని ఆరోపణలు. 15 నెలలు గడిచినా కేసీఆర్ మాట లేకుండా సభ సాగట్లేదు. సోనియా 6 గ్యారంటీలను నమ్మి ప్రజలు మోసపోయారు తప్ప రేవంత్ రెడ్డి మూర్ఖత్వపు మాటలకు కాదు . కాళేశ్వరాన్ని కెసిఆర్ కు అప్పగిస్తే మూడు రోజుల్లో నీళ్లు ఇచ్చి చూపిస్తామని చెప్పిన ఎలాంటి స్పందన లేదు. మళ్లీ రైతులకు కష్టాలు మొదలయ్యాయి. పంట పొలాల వద్ద కన్నీరు పెడుతున్నరు. కడుపుమండిన రైతులు, మహిళలు ప్రభుత్వానికి, రేవంత్ కు శాపనార్థాలు పెడుతుండ్రు. ప్రభుత్వం ఇస్తామన్న రుణమాఫీ లేదు.. రైతుబంధు లేదు.. బీమా లేదు.. ప్రతీదీ మభ్యపెట్టి మోసం చేశారు. బోనస్ ఇవ్వాల్సి వస్తుందని అసలు ధాన్యమే కొనడం లేదు. ఉన్న ధాన్యం ఎంత అంటే ఎక్కడ సమాధానం లేదు.. ప్రతిపక్ష నాయకుల ఫోన్లను అధికారులు ఎత్తడమే లేదు. వాన కాలంలో ఏ పంట ఎంత కొన్నారు.. దొడ్డు రకానికి బోనస్ ఇస్తామని మాటమార్చి సన్నధాన్యానికి బోనస్ అన్నారు. ఎంత ధాన్యం కొన్నారు ఎంత బోనస్ ఇచ్చారు అంటే సమాధానం లేదు. నిన్న హుజూర్నగర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే మూర్ఖత్వాన్ని అజ్ఞానాన్ని ప్రదర్శించిండు. మళ్ళీ కెసిఆర్ ను తిట్టడం తప్ప వేరే పని లేదు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై విషం కక్కి ప్రజాక్షేత్రంలో బతకడం సాధ్యం కాదు. ఇంకా మూడేళ్ల అధికారంలో ఉంటారని తెలిసికూడా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు భయపడకుండా ఎండగడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉరివేస్తా అంటే ప్రజలే నీకు ఉరివేసే రోజులు దగ్గరపడ్డాయి. నీ గురించి ఒక్క రోజు కూడా మాట్లాడలేదు... కేసీఆర్ గురించి మాట్లాడనిదే నీకు పూట గడవదని అన్నారు.

పక్క దేశాలు చూడు... ప్రజలు తిరుగబడితే ఎలా కూలిపోయాయో తెలుస్తుంది. పద్ధతి భాష మార్చుకోవాలి.. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి. గత ఏడాది కొన్న సన్న వడ్లు ఎన్ని.. ఇచ్చిన బోనస్ ఎంతో సమాధానం చెప్పాలి. రబీ ధాన్యం కొనుగోలు చేసేందుకు ఇప్పటివరకు ఎలాంటి సమీక్షలు చేయలేదు. అసలు కొనుగోలు చేస్తారా లేదా తెలియదు. నీళు ఇవ్వమంటే రైతుల పొలాలు వేసుకోరు.. నేడు నీళ్లు ఇస్తామని ఇవ్వకపోవడంతో వేలాది ఎకరాలు నష్టపోయారు. ఒక తడికి ఇస్తే వేలాది ఎకరాలు పెట్టుబడి అయినా వస్తుంది.. చివరి భూముల వరకు నీళ్ల ఇవ్వాలి. ధాన్యం కొనుగోళ్లపై వెంటనే ఒక ప్రకటన చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మేడిగడ్డ నుంచి 9000 క్యూసెక్కుల నీరును పారించామని అన్నారు.

కన్నెపల్లి పంప్ హౌస్ బాగానే ఉందని అధికారులు చెబుతున్నారు.. అయినా నడిపించే సోయి ప్రభుత్వానికి లేదు..

ఎన్డీఎస్ఏ ఒక సాకుతో కాళేశ్వరం నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారు. చంద్రబాబు నిబంధనలు తుంగలో తొక్కి నీళ్ల తీసుకుపోతుంటే ఇక్కడి ప్రభుత్వానికి సోయిలేదు. రైతులు మేలుకోవాలి.. కాళేశ్వరం కొనసాగింపుకు మరో ఉద్యమం చేయాలని అన్నారు.

# వివిధ రంగాల యాదవులకు ఉగాది అవార్డులు




**పెద్దపల్లి పెన్ పవర్:** విశ్వవాసు ఉగాది సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వివిధ రంగాల విశిష్ట సేవలు అందిస్తున్న యాదవులకు ఉగాది అవార్డులను అందించి ఘనంగా సన్మానించారు. ప్రతిష్టాత్మకంగా అవార్డుల ప్రదానం జరపడమే కాకుండా వైభవంగా కార్యక్రమం విజయవంతం చేసిన పెద్దపల్లి యాదవ కుల భాంధవులందరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నా మని అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్, సాంస్కృతిక మహాసభ కన్వీనర్ మంద భాస్కర్ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్ తెలిపారు. సోమవా రం పెద్దపల్లిలో యాదవ చారిటబుల్ ట్రస్టు కార్యాల యంలో మాట్లాడుతూ హైదరాబాద్ నుండి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్, ప్రధాన కార్యదర్శులు జెకె శేఖర్ యాదవ్, పోచబోయిన శ్రీహరి యాదవ్, జాతీయ కౌన్సిల్ మెంబెర్స్ సందనవేణి మహేందర్ యాదవ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కార్యక్రమానికి సహకరించిన చిలారపు పర్వతాలు యాదవ్, గంట రాములు యాదవ్, దారవేణి పోచం యాదవ్, నర్ర రమేష్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. సమిష్టి కృషితో అవార్డుల ప్రదానం, ఉగాది వేడుకలు, పంచాంగ శ్రవణం, భాక్షాలు, ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమంలో పాల్గొని యాదవులు ఐక్యత చాటి విజయవంతం చేశారని కొనియాడారు. గొల్ల కాపరుల సంక్షేమ సంఘం, యోప, మహిళ సంఘం, గ్రాడ్యుయేట్ అసోసియేషన్, యువజన విభాగం, విద్యార్థి విభాగం, అన్ని మండలాల అధ్యక్షులందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్ లో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించి ఐక్యత ముందుకు సాగుదామని అన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న హరీష్ రావు

**హైదరాబాద్ పెన్ పవర్:** సిద్దిపేట ఈద్గాలో రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు.హరీష్ రావు మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ పాలనలో మైనార్టీల అభివృద్ధికి కృషి చేశారు. రాబోయే రోజుల్లో మతాలు కులాలకు అతీతంగా పేదరికం ప్రాతిపదికన అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయాలి. సోదరభావంతో ఒకరి సంప్రదాయాల్ని మరొకరు గౌరవిస్తూ సఖ్యతతో ఉంటున్నారు. కొంతమంది శక్తులు మాటవిద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

## ఆలంపల్లి దర్గా లో రంజాన్ ప్రార్థనలు

**హైదరాబాద్ పెన్ పవర్:** వికారాబాద్ ఆలంపల్లి ఈద్గా లోరంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా వికారాబాద్ పట్టణం పరిధిలోని ఆలంపల్లి ఆలం షాహి దర్గా వద్ద ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ రంజాన్ మాసం అంటేనే కఠిన ఉపవాస దీక్షలు, ఖురాన్, ప్రార్థనలతో కొనసాగుతుంది. జకాత్ పేరుతో సాటివారిని ఆదుకునే దయాగుణం ముస్లింల యొక్క మానవత్వానికి ప్రతిరూపం. మనిషిలోని చెడు భావాలని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగనే రంజాన్ పండుగ కాబట్టి అందరు సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**హైదరాబాద్ పెన్ పవర్:**:పట్టణ కేంద్రంలో సోమవారం ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శు భాకాంక్షలు తెలిపారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్- ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మత సామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొదిస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు...

## ఒంటిమిట్ట రామయ్య కల్యాణానికి రండి

**బద్వేలు: పెన్ పవర్:**ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11వ తేదీ నిర్వహించే స్వామివారి కల్యాణోత్సవానికి విచ్చేయాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె. శ్యామలరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు.తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు ముస్లిం సోదరీ సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు.

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ పెన్ పవర్:**దరంజాన్ మాసం సమర్పణ, త్యాగం, ప్రేమ, మానవతా విలువలను ప్రదర్శించే పవిత్ర కాలం. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్ర భట్టి విక్రమార్క మల్లు హర్షం వ్యక్తం చేశారు.

రంజాన్ నెల ఎంతో పవిత్రమైనది. ఇది ఉపవాస దీక్ష, ప్రార్థనలు, దానం, పరస్పర సహకారానికి ప్రతీక. ఈ నెలలోని ఉపవాసం కేవలం భౌతిక నియంత్రణ మాత్రమే కాకుండా, మనసును పరిశుద్ధం చేసుకునే ఒక మహత్తర సాధనం. మానవతా విలువలను, సామాజిక సమగ్రతను పెంపొందించేందుకు రంజాన్ మాసం మనకు గొప్ప సందేశాన్ని అందిస్తోంది.

ఈ ప్రత్యేక రోజున, తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందాలని, ప్రజలంతా ఐక్యతతో, సౌహార్దంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రేమ, సానుభూతి, సహనం, దాతృత్వం వంటి విలువలను పెంపొందించుకునేందుకు రంజాన్ ఒక గొప్ప అవకాశం.

తెలంగాణ ప్రభుత్వం మతసామరస్యాన్ని, సామాజిక ఐక్యతను కొనసాగించేందుకు కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ఉంటూ, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర పర్వదినం అందరికీ శాంతి, ఆనందం, సుఖసంతోషాలు అందించాలని, రాష్ట్ర ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన మహా ధర్నాకు తరలివెల్లిన బీసీ శ్రేణులు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన మహా ధర్నాకు సోమవారం హైదరాబాదు నుండి ప్రత్యేక రైలు ద్వారా వేలాదిగా బీసీ శ్రేణులు తరలివెల్లారు. హైదరాబాద్ చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరిన ప్రత్యేక రైలుజెండా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జాతి జనగణలో బీసీ కులగనన చేపట్టాలని, బీసీ రిజర్వేషన్లను 42 శాతం కు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని ఈ పార్లమెంట్ సమావేశంలోని ఆమోదించాలని, తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నాకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లతో పాటు, అఖిలపక్ష రాజకీయ నేతలను కూడా ఆహ్వానించా మన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్రంలో పోరాడి మొదటి మెట్టు సాధించాం ఇక బీసీ ఉద్యమాన్ని ఢిల్లీకి విస్తరిస్తున్నాం ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే కేంద్రం బీసీ బిల్లుకు ఆమోదం ముద్ర వేయాలి లేదంటే రెండో నెల జరిగే మహా ధర్నాతో బీసీల బలం ఏందో చూపిస్తాంబిజెపి పార్లమె ంటులో బీసీ బిల్లు ఆమోదిస్తే రెండున విజయోత్సవ సభ నిర్వపి ాస్తామనీ తెలిపారు. లేదంటే దేశవ్యాప్త మరో మండల్ ఉద్యమానికి శ్రీకారం చుడతాం50% రిజర్వేషన్ల సీలింగుకు కాలం చెల్లింది అగ్ర వర్ణ రిజర్వేషన్ల కు ఒక న్యాయం బీసీ రిజర్వేషన్లకు ఇంకొక న్యా యమా ? బిజెపి రాష్ట్రంలో బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చి ఇప్పుడు ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఢిల్లీ బిజెపి ద్వంద విధానాలు అవలంబిస్తుంది బీసీ బిల్లు పై ఢిల్లీ పెద్దలను ఒప్పించి ఆమోదించే బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్లే బాధ్యత తీసుకోవాలి ఎన్నికల సమయంలో బిజెపి బీసీ సీఎం అంటూ ఇప్పుడు మాత్రం బీసీలకు సర్పంచ్ సీట్లు కూడా దక్కకుండా చేస్తుంది బీసీల ఢిల్లీ పోరుతో దేశంలో పెద్ద చర్చ జరిగేలా ఢిల్లీ గద్దె మీద కూర్చున్న పెద్దలు దిగివచ్చేలా బీసీ మహా ధర్నాను చేపడతామన్నారు.బీసీ ఉద్యమ చరిత్రలో మొదటిసారి ప్రత్యేక రైలు బండి ద్వారా వేలాదిమంది బిసి శ్రేణులు దేశ

# పరువు కాదు..కుట్రపూరిత హత్య

**పెద్దపల్లి ప్రతినిధి : పెన్ పవర్:**




పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో మార్చి 27 న ప్రేమ పేరుతో హత్య కాబడ్డ పూరెళ్ళ సాయి కుమార్ ది పరువు హత్య కాదని, కుట్రపూరితంగా చేసిన హత్యేనని పౌరహక్కుల, విప్లవ రచయితల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు అన్నారు. హత్య జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం మృతుని కుటుంబ సభ్యులతో వివరాలు సేకరించారు. అనంతరం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య మా ట ా ్ల డ ్ ు త ్ ా ముప్పిరితోట గౌడ కులంకు చెందిన పూరెళ్ల పరుశరాములు-జ్యోత్స్నల కొడుకు సాయి కుమార్ పదవ తరగతి పూర్తి చేసి డ్రైవర్ గా పనిచేస్తున్నాడని, అదే గ్రామం ముదిరాజ్ కులానికి చెందిన ముత్యం సమత-సదయ్యల కూతురు గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారని నిజనిర్ధారణ తేలిందని వివరించారు. ఈ ప్రేమ వ్యవహారం ఇరు కుటుంబాల సభ్యులకు, గ్రామస్తులకు ముందే త ె ల ు స ్ ు న ా ్న ర ్ ు. అమ్మాయి చదువు పూర్తయిన తర్వాత పెళ్లిచేసుకుందాం అని అనుకుంటున్న క్రమంలో ప్రేమ వ్యవహారం, పెళ్లి ఇష్టం లేని అమ్మాయి తల్లిదండ్రులు ముత్యం సదయ్య, సమత, రంగాపూర్ గ్రామానికి చెందిన అమ్మాయి మేన మామ సిద్ద సారయ్య, అదే గ్రామానికి చెందిన చీకటి మల్లయ్య అతని కొడుకు చీకటి హరీష్ ల ప్రోద్భలంతో హత్యకు కుట్రాపన్నారని పేర్కొన్నారు. స్నేహితులతో కలిసి తన పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సాయి కుమార్ ను విచక్షణ రహితంగా గొడ్డలితో నరికి చంపారని తమ విచారణలో తేలిందన్నారు. గతంలో రెండు సార్లు సాయి కుమార్ పై దాడి జరిగినా పోలీసులు స్పందించలేదని, హరీష్ కు తన కూతరును ఇచ్చి పెళ్లి జరిపించాలని కుట్రతో సాయి కుమార్ ను చంపారని ఇది ముమ్మాటికీ పరువు హత్య కాదన్నారు. ప్రేమ పేరుతో జరిగిన ఈ హత్యను పౌరహక్కుల సంఘం, విప్లవ రచయితల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, దళిత లిబరేషన్ ఫ్రంట్ లుగా ప్రజా సంఘాలుగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అమ్మాయి తల్లిదండ్రులు ముత్యం సదయ్య - సమత, మేనమామ సిద్ద సారయ్య, చీకటి మల్లయ్య, హరీష్ లలో ముగ్గురిని మాత్రమే అరెస్ట్ చేసారని కీలక వ్యక్తులు చీకటి మల్లయ్య, హరీష్ లను ఇంత వరకు అరెస్ట్ చేయలేదని వారు ఆరోపించారు. సమాజంలో ప్రేమ, కులం, మతం పేరుతో జరిగే పరువు హత్యలు, దాడుల నివారణకు ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు, యువత, విద్యార్థులలో మార్పు తీసుకురావడం కోసం గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు ప్రజలు, ఉన్నతాధికారులు పోలీసులు, ప్రజాసంఘాలతో ఒక కమిటీ ఏర్పాటు చేసి ఈ సమస్యలపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని డిమాండ్ చేశారు. అధికార, ప్రతి పక్ష పార్టీలు ఈ ఘటనలకు భాధ్యత వహించాల న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముప్పిరితోట ఘటనపై సమగ్ర విచారణ జరిపించి హంతకులను కఠినంగా శిక్షించాలని, మిగితా ఇద్దరినీ వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. కేసు విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేయాలని, సాయి కుమార్ కుటుంబానికి ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్, విప్లవ రచయితల సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, పౌరహక్కుల సంఘం నాయకులు బొంకూరి లక్ష్మణ్, ఎన్. సత్యనారాయణ, పుట్ట రాజన్న, రెడ్డిరాజుల సంపత్ పాల్గొన్నారు.

# మాగంటి కళాపీఠం ఆధ్వర్యంలో కవి గాయక సమ్మేళనం....

**భద్రాద్రి కొత్తగూడెం పెన్ పవర్:**

శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగు కలలు, కళాకారులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో మాగంటి కళా పీఠం ఆధ్వర్యంలో శనివారం స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించిన కవి గాయక సమ్మేళనం మనోరంజకంగా కొనసాగింది. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య నేతృత్వంలో నిర్వహించిన ఈ కవి గాయక సమ్మేళన కార్యక్రమానికి సుమారు 40 మంది కవులు,కళాకారులు హాజరై ఉగాది యొక్క ప్రత్యేకతను తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే కవితలను తెలుగు భాషా ప్రాముఖ్యతను తెలియపరిచే పద్యాలను పాడి అర్థాలను వివరించి తెలుగు భాష గొప్పతనాన్ని తెలుగు నామ సంవత్సర ప్రత్యేకతను ఉగాదికి ఉన్న విశిష్టతను తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి పర్యావరణ ప్రేమికులు గొల్ల భూపతి రావు అధ్యక్షత వహించగా, విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయులు తిప్పన సిద్దులు ,ప్రముఖ కవిత్రి చిట్టి లలిత లు మాట్లాడుతూ మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడే విధంగా మాగంటి కళా పీఠం ఆధ్వర్యంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల వారు ఇటువంటి కవి సమ్మేళనాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. తెలుగు సంవత్సరాది ఉగాది